శ్రీ సచ్చిదానంద రామశతకము

13389

శ్రీరస్తు

శ్రీసచ్చిదానందరామశతకము.

ఇది

మంగు వేంకటరంగనాథరావువలన
ముద్రించి ప్రకటింపబడియె.

మొదటికూర్పు 1000 ప్రతులు.

కాకినాడ.
శ్రీవేంకటేశ్వర విద్యాసాగర ముద్రాక్షరశాల.

1914

వెల 0 — 1 — 0

శ్రీరామచంద్రగురుపరబ్రహ్మణేనమః.

శ్రీ స చ్చి దా నం ద రా మ శ త॥

గీతపద్యములు.

శ్రీకరుండవు సకలసుర సేవితుండవు నిర్వికల్పుండవు నిత్యుండవు నిర్మలుండవు నాశరహితుండవు శరణు శ్రీనాయకుండవు నవసుగుణధామ సచ్చిదానందరామ ౨॥ నీలనీరదతులితవి నీలదేహ సజ్జనావళిమానస జలజగేహ కరుణజూడుము దండంబు గరుడవాహ ॥ ౩

మ్రొక్కెదను లోకపాలక మోహనాంగ మ్రొక్కెదను మౌని మానసాంబురుహభృంగ మ్రొక్కెదను వెక్కరక్కసి మూకగొంగ రమదనసుందరరాజస మతవిభంగ సకలలోకైకజనగణ సన్నుతాంగ వందనము భక్తమందార పావనాంగ ౫॥ పన్నగాధిపశయన శ్రీపరమపురుష దేవదేవేశ పరమేశ దీనపోష మ్రొక్కెదను బ్రోవుజో హారు మంజుభాష ౬॥ ముక్తిదాయక మురహార మోహనాంగ పతిత పావనబిరుదాంక పావనాంగ కూర్మిబ్రోవుము భక్తనిగోమలాంగ ౭ మాధవ ముకుంద కేశవ మారజనక మోహవారిధిలోబడి మునుగనీక దయను నేలుము దాసుని ధాత్రిజనక ౮॥ బద్ధులయ్యును నుగన్న ముద్దులయ్య రద్దుజేయక నడిసింద రాగదయ్య కలుషజాలంబులనుద్రుంచి కావవయ్య ౯॥ మించినకలుషాత్ముడనని సీవెంచబోకు కొంచమైనను గోపంబు నుంచబోకు మదనిసత్కృప నాయందు మసుగబోకు ౧౦॥ రావణాసురుబట్టి శిరములద్రుంచి ఘనవిభీషణు బ్రేమను గావనెంచి కరుణతో లంక నిడితివి కనికరించి ౧౧॥ దాసజనపాల దీనమందారభూజ పాపసంహారిలోకేశ భానుతేజ బాలస

మిన్మతిఁబ్రోవు రాజాధిరాజ ◆ ౧౨॥ తల్లియునునీవె తండ్రియుఁ దైవమీ
వె ◆ చుట్టములునీవె హితులును సుతులునీవె ◆ భ్రాతలునునీవె గురు
వునుబతియునీవె ◆ ౧౩॥ అష్టమదములఁబట్టి పాఱియొనర్చి ◆ నిష్ఠతో
మది నీసేవనెఱపనేర్చి ◆ దనరుయోగులఁబ్రోతువు దరికిఁజేర్చి ◆ ౧౪॥
మాయతాటకినింబట్టి మదమునణచి ◆ పరమహానందయాగంబు బది
లపఱచి ◆ చెలఁగినదారవుఁబ్రోవు నాచెంతనిలచి ◆ ౧౫॥ జనకపుత్రిక
బెండ్లాడి జయముఁజెంది ◆ జననికౌసల్యచేత దీవనలఁబొంది ◆ వడినయో
ధ్యనేలితివి వైభవమునొంది ◆ ౧౬॥ కరిమకరిచేతఁజిక్కి నిన్నరసిదల
చి ◆ మొరలిడఁగ మకరిశిరము నఱికివైచి ◆ కరినిఁగాచినదారఁబ్రోవు కలు
షమణచి ◆ ౧౭॥ చక్కఁగాదృష్టినిల్పినా సాగ్రమధ్య ◆ భానుశతకో
టి కాంతులఁబగిదిసాధ్య ◆ ముగనెలుఁగునిన్నుఁ గంటిని నిగమవేద్య ◆ ౧౮
పాలముంచుము నీళ్ల లోపలనుముంచు ◆ నీపదాబ్జమునమున నిడిదలం
చు ◆ దాసుఁడనుజాలమేలను దయదలంచు ◆ ౧౯॥ భక్తులాపదనొంది
న బనులవిడచి ◆ శోకమునవచ్చుకన్నీరు జూచితుడచి ◆ యాదరింతువు
గపదేప యఘములణచి ◆ ౨౦॥ పరమముని శాపముననున్న బండరాతి
చెలువజేసిననీపాద ములనుబ్రీతి ◆ భావమునునిల్పిదలఁచిన బాయుభీతి ౨౧
పుత్రులెల్లను దండ్రిని బొందుగాను ◆ నా శ్రయిం
చెడిరీతి నిన్నరసినేను ◆ నాశ్రయించితిఁబ్రోవు నెయ్యంబుతోను ◆ ౨౨
౨౨ పులుగులెల్లనుబిల్లలఁబొట్టక్రింద ◆ జేర్చి కాపాడునట్లునీచేతిక్రింద ◆ శ్రే
ష్ఠసద్గృహఁబ్రోవుము శ్రీముకుంద ◆ ౨౩॥ జన్మముజరయు మరణంబు
జాడ్యములను ◆ మోహజాలంబు దుఃఖంబు మోదములను ◆ లేకవెలు
గుచునుందువు లోకములను ◆ ౨౪॥ సత్యమైనిరాకారమై శాంతమ
గుచు ◆ బుద్ధమై శిద్ధమై పరిపూర్ణమగుచు ◆ బరగునినుగన్న యోగులు
భవములణచు ◆ ౨౫॥ కూడుదినుచున్న నిలుచున్న గూరుచున్న ◆ బం
డుకొనియున్న నెట్లున్న బలుకుచున్న ◆ భక్తినిను వేడుకొనుచున్న భవ
మునున్న ◆ ౨౬॥ దుష్టజనగోష్ఠిచేతను దుఃఖమొదవు ◆ దుష్టజనగోష్ఠి
చేతను గూరితమొదవు ◆ దుష్టజనగోష్ఠిచేతను గష్టమొదవు ◆ ౨౭॥

సాధుజనగోష్ఠిచేతను జన్మభయంబు ♦ సాధుజనగోష్ఠిచేఁగల్గు సద్గుణం
బు ♦ సాధుజనగోష్ఠి ముక్తికిసాధనంబు ♦ ౨౮ ॥ కలహమెవ్వరితోడ
ను సలుపరాదు ♦ దయసకలభూతములయందు దప్పరాదు ♦ మనము
నందుననీసేవ మరువరాదు ♦ ౨౯ ॥ అస్తృతమునుబల్కి దుఃఖంబులం
దరాదు ♦ పరధనంబులపై భ్రాంతిసేయరాదు ♦ పరులదూషించి పా
పంబు బడయరాదు ♦ ౩౦ ॥ చోరవృత్తినిమనమున గోరరాదు ♦ పరమ
గురుమూర్తియాజ్ఞను బాయరాదు ♦ సాధుజనులనునిందలు సలుపరా
దు ♦ ౩౧ ॥ దీనమానవకోటిని దిట్టరాదు ♦ స్త్రీలగనుగొని మోహంబు
జెందరాదు ♦ చెడ్డవారికి సద్బోధ జేయరాదు ♦ ౩౨ ॥ గురువనఁగ నీదవ
చ్చును గ్రూరమైన ♦ సర్పముల బట్టవచ్చును సాహసమున ♦ నీదవ
చ్చునె భవవార్ధి నెవనికైన ♦ ౩౩ ॥ బ్రాహ్మణుడైనను రాజైన వైశ్యు
డైన ♦ సంకరుండైన పంచమజాతుడైన ♦ సుగతినొందును నినుగన్న
శూద్రుడైన ♦ ౩౪ ॥ సాధనచతుష్టయంబును సరగనొంది ♦ పరమసా
ధులు చేయు దీవనలబొంది ♦ మెలగుభక్తుడు ముక్తుడామేలుబొంది ♦
౩౫ ॥ కుంటివానికిమేలుగుఱ్ఱమేల ♦ అంధునకుమంచి సొగసైనయద్దమే
ల ♦ క్రూరజనులకు సజ్జనగోష్ఠియేల ♦ ౩౬ ॥ నాల్గుయోనులయందు
నానావిధముల ♦ బుట్టిగిట్టుచునుండెడు మూఢజనుల ♦ కేలనీపాదసేవకృ
పాలవాల ♦ ౩౭ ॥ పధినిబచ్చిక చేగప్పబడిననూతి ♦ బాటసారుడు గాన
క బడినరీతి ♦ బడునుమూఢుడు మోహమను బాడుగోతి ♦ ౩౮ ॥ కలి
మిలేములు కర్మచేఁగలిగివీడు ♦ గదయనిదలచక జనుడు కలిమినాడు ♦
గర్వమునుబొంది నినుమది గానలేడు ౩౯ ॥ కఫములోపలబడు మక్షి
కంబుబగతి ♦ దివమనినిశియని మదినిదెలియకసతి ♦ మోహమునజిక్కి
చెడిపోవు మూఢసమితి ♦ ౪౦ ॥ పిల్లిచేబట్టుబడునెల్క పిల్లరీతి ♦ జరవ
లనబట్టుబడి మూఢ జనుడుభీతి ♦ బొందిదలచును నీపాదములను బ్రీతి ♦
౪౧ భక్తివైరాగ్యతత్త్వముల్ పలుకనేల ♦ భక్తివైరాగ్యతత్త్వముల్వా
డనిచాల ♦ బొందెఖట్వాంగు డలముక్తి బుణ్యశీల ♦ ౪౨ ॥ పుణ్యనదు
లను వడివడి బోవనేల ♦ స్నానసంధ్యాది కర్మలసలుపనేల ♦ భక్తినిను

గన్న జాలది భవ్యసీల ♦ ౨౩ ॥ తారకమనువని యెడిమేలే ధనముపిడ
చి ♦ పరధనంబులమీదను భావమునిచి ♦ తిరుగునరుడొందునేముక్తి దు
రితమణచి ♦ ౨౪ ॥ తీర్థములవెంబడినిబడి తిరుగనేల ♦ గావికోకంగట్టిగా
గట్టనేల ♦ పావనంబైన నీసేవబాయనేల ♦ ౨౫ ॥ ఎక్కవచ్చును బాం
కోళ్లజక్కగాను ♦ దాల్చవచ్చును రుద్రాక్ష తావళమును ♦ బాయనే
ర డు ఘ న మో హ పా శ ము ల ను ♦
తలమబోడిచేసిమెడను మేల్దండవేసి ♦ చిత్తమందున నీపాదసేవరోసి ♦
సంచరించినమేలౌనె సఖునిబాసి ♦ ౨౬ ॥ సద్గురువునందు వేదాంతశ్రవ
ణమందు ♦ దేవకార్యములందును దేవునందు ♦ జెందిప్రేమను భక్తుడు
క్షేమమందు ♦ ౨౭ ॥ వేదములజాల జదివిన విడునెమాయ ♦ శాస్త్ర
ములజాల జదివిన జనునెమాయ ♦ భక్తినీపాదములగన్న బాయుమా
య ♦ ౨౮ ॥ వర్షకాలంబులోగప్ప వడిగవడిగ ♦ గూయురీతిని గ్రంథ
ముల్కొని క్రమరుగ ♦ జదువఫలమేమి నినుగన్న జాలుసరగ ♦ ౨౯ ॥
కల్లుభంగిని సారాయు గడుపునింప ♦ బాగుగాగ్రోలికై పెక్కు పలుకు
చుండ ♦ పండితోత్తముడగునె శ్రీపావనుండ ♦ ౩౦ ॥ అబ్ధిలోపలజొ
చ్చిన నడవినున్న ♦ మింటికేగిన డివినున్న మేడనున్న ♦ దొంటికర్మలు
తొలగునే యింటనున్న ♦ ౩౧ ॥ మంటజెంతకు జేరక వెంటనున్న ♦
జలిరవంతైనదొలగని చందమెన్న ♦ భవముబాయునె నిన్నుజేపట్టకు
న్న ♦ ౩౨ కల్లుకుండను గల్లుచేగడుగుచుండ ♦ గంపుబాయనిరీతి దు
ష్కర్మకాండ ♦ మరిగిసలిపిన బోవునే మాయముండ ♦ ౩౩ ॥ పారిజా
తంబుగనలేమి బాయురీతి ♦ జలముగ్రోలినదాహంబు తొలగుభాతి ♦ భ
క్తినినుగన్న జనుభవ బంధభీతి ♦ ౩౪ ॥ పలువనీదివ్యపదముపై భాసిప్రీ
తి (బరగబూడిద గుమ్మడిపండురీతి ♦ భస్మమునుదాల్చబోవునే పాపస
మితి౩౫ ॥ ఏరుదాటువరకు దెప్పగోరురీతి ♦ భ్రాంతులెల్లనునశియించు
వరకుబ్రీతి ♦ శ్రవణమననాదివిధులను సలుపుసుమతి ॥ తనకుసంప్రాప్త
మగు ధనమునకు సంత ♦ సించిదొరకని వాటికాశించిచింత ♦ బొందక
గుజనుడొందును ముక్తి కాంత ♦ ౩౬ ॥

చంద్రుఁడొక్కఁడే గంగాదిసర్వనదుల ♦ ప్రతిబింబిళ్లపుచు వెలిగెడి పగిదిస
కల ♦ భూతములనుండ వేపుణ్యపురుషయ ... ౯ ॥ విషయజాలం
బుప్పెనియు పేఁటనొందు ♦ వాడసాగసుగవెలు ... ♦ బ
డిచెదుమిడుతరీతిని భంగమొందు ♦ ౬౦ ॥ పుష్పసంగతి దైలంబు పొందిన
పదు ♦ మంచివాసనజెందిన మాట్కినరుడు ♦ భక్తజనగోష్ఠిభక్తు
డై పరగునెపుడు ♦ ౬౧ ॥ జనులకజ్ఞానమనియెడి శతృవుండు ♦ నీప
దంబులమదదల్చి నియ్యకుండు ♦ మిగులదిప్పలబెట్టుచు మెలగుచుండు ♦
౬౨ ॥ పసిడిజేయుటకై రసవాదిరాగి ♦ కాసులనుశుద్ధిజేసెడి కరణినా
గి ♦ చిత్తమునుముక్తికై శుద్ధిజేయుయోగి ♦ ౬౩ ॥ అనుపమానంద
... గరి మందునోల ♦ లాడుచుండెడు సుజ్ఞాను లవనికాల ♦ భక్తులగె
లుతురు గ్రక్కున భవ్యశీల ♦ ౬౪ ॥ మనుజజన్మంబు దుర్లభమనిత
లచి ♦ భక్తినీపాదములపైని భావముంచి ♦ సద్గతినిబొందసుమతి సం
... ంచి ♦ ౬౫ ॥ మనుజుడేయాశ్రమందున మసలుచున్న ♦ నెప్పు
... పాటియు గమ్మగన్న ♦ శీఘ్రముగ ముక్తికాంతనుజెందునన్న ౬౬
... గామధ్రిచ్చటను నూపలగతి ♦ జపలదరియించ దుష్టసంసారసమితి ♦
... నేమ్మగనుగొన్న బడయునుగతి ♦ ౬౭ ॥ స్వప్నమందునగలిగిన
... న్న ♦ జాగరంబునబోయిన చందమన్న ♦ నిన్నుదలచినభవము
... న్న ♦ ౬౮ ॥ పరమభక్తినినీదివ్య పదముగన్న ♦ మనుజు
... పంచాగ్ని మధ్యనున్నపురుషులనుముక్తికామినిపొందదన్న ౬౯ ॥
... సుఖమును నీచమతుల ♦ పశమెతెలియనుసీపాద వారిజ
ము ♦ గాంచునుజను డెరుంగుచు గానివిమల ♦ ౭౦ ॥ స్వర్ణముద్రలుమి
క్కిలి సంగ్రహించి ♦ మంచిచెడ్డలుగానక మదముబెంచి ♦ మూఢుడు
చెడును దుర్గుణములనుబెంచి ♦ ౭౧ ॥ మదినినింద్రియవ్యాపార మంత
రోసి ♦ ముక్తినొసగెడి నీపాదములనుడాసి ♦ భక్తిదలచినముక్తుడౌ భ
ము బాసి ♦ ౭౨ ॥ బ్రహ్మవేత్తలకాపథల్ పడయగాను ♦ దమకులేన
... గుమ ముదంబుతోను ♦ దిరుగుచుందురుబాలుని తీరుగాను ♦ ౭౩ ॥
... సుచేగప్పబడినట్టి నిప్పతీరు ♦ ...

మాయసంసృతిజాలంబు మరుగఁబోరు • ౨౪ ॥ తనువనెడి పెనురాత్రిమా
కునను రెండు • పక్షులుండును నందొకపక్షిపండు • లను మెసవుచుండు
నొకపక్షి తినకయుండు • ౨౫ ॥ తల్లి పోయెడితఱి దల్లిదండ్రులెల్ల • బం
ధువర్గంబు దనవెంట బడుటకల్ల • చనును దనతోడ గర్మసంచయము లెల్ల
౨౬ ॥ అంజనాదిసాధనముల న్నమరులైన • జిత్తమున నిన్ను గనలేరు శే
షశయన • పరమగురుమూర్తిచేగాని పద్మనయన • ౨౭ ॥ గారడీవిద్య
నేర్చిన ఘనునివల్ల • వివిధచిత్రంబులుదయించు విధము నెల్ల • జగము
లుద్భవమయ్యె నీ శక్తివల్ల • ౨౮ ॥ జనుడు భూమిమధ్యమున నినుఁగనక
ప్రీతి • వృక్షమందున వ్రేలాడు పక్షిరీతి • దల్లకిందబడదనకు గల్లసుగ
తి • ౨౯ ॥ ఘొందుగా జెదలు పురుగు పుట్టలనీల • దినదినంబును వృద్ధి బొం
దించునటుల • నుత్తముఁడు జ్ఞానమును బెంచుచుండునతుల • ౩౦ ॥ నీవు
భ్రూమధ్యమందున నిలచి వెలుఁగ • గానకనరుడు యాత్రల గడుఁదిరుగఁగ
బాసిపోవునె దయదల్చి భవము సరగ • ౩౧ ॥ పావనంబైన నీపాద సేవ
మరచి • తల్లిదండ్రులఁ గురును త్వరగ విడచి • కాశి బోవనొందునె ముక్తి
కాంతవలచి • ౩౨ ॥ బంగరము నేక నగలచే బరగుచుండు • కరణి నఖి
లరూపంబుల గ్రాలుచుండు • దేవ నినుఁగను పురుషుండు కోవిదుండు ౩౩
అడవికిం బోయి మౌనిగా నలరుచున్న • సకలకర్మలు గృహమందు సలుపుచు
న్న • బరమభక్తి నినుఁగన్న భవము సున్న • ౩౪ ॥ సకల శాస్త్రపురా
ణముల్ చదువుకొన్న • చదువుకొనకున్న మూఢుఁ డని సాటి నున్న • ము
క్తి గలుగును నీపాదములను గన్న • ౩౫ ॥ ఎన్ని విద్యల నేర్చిన నేమిఫల
ము • కలుగనేరదు విడువదు కలుషచయము • బ్రహ్మవిద్యను నేర్చిన
బాయు భవము • ౩౬ ॥ వేట్కకరి నెక్కి కుక్కకు వెరువనటుల • భ
క్తి నినుఁగన్న సుజ్ఞాని భవగణముల • గని భయము జెందగా బోడు గదప్రి
విమల • ౩౭ ॥ జలజమునను న్న మకరంద చయమునల్ల • గండు తుమ్మె
ని కన్పకిల్ల • భక్తునకుగాని జడునకు ముక్తి కల్ల •
॥ చీము రక్తంబు మాంసంబు జెందినట్టి • కాయమందున వాంఛ
ద్రిప్పెట్టి • సజ్జనుడు నిను గనుగామ చయము గొట్టి • ౩౯ ॥ యుం

మాపులవంటివై యీలనుజగము ♦ బాసినీపాదములవేడు భక్తగణము ♦ సరగునపరించు ఘోరసంసారచయము ♦ ౯౦ ॥ నదులనుండెడి జలమును నళినహితుడు ♦ ప్రతిఫలింపుచు బాడిని వడయుడెప్పుడు ♦ బ్రకృతి నంటక వెలుగును బ్రహ్మవిదుడు ♦ ౯౧ ॥ నిర్వికల్పసమాధిని నిలచువారు ♦ శత్రుభయరహిత ధరణీశ్వరునితీరు ♦ చెలగుచుందురు సంసృతి జెందబోరు ♦ ౯౨ ॥ పుత్రమిత్ర ధనభవముల విరక్తి ♦ బొందినీ పాద సారసములను భక్తి ♦ దలచినొసగకుందువే దయనుముక్తి ♦ ౯౩ ॥ పర్వతంబగ్నిచేతను బ్రజ్వరిల్ల ♦ పక్షిజాలంబుచేరవీ పగిదినెల్ల ♦ భక్తగణములనంటునే భవములెల్ల ♦ ౯౪ ॥ విత్తమొకచోట నిడుకొని పెట్టినట్టి ♦ తావుగానక దొరుకునే ద్రవ్యమట్టి ♦ పోల్కెదనుదాను నెరుగక ముక్తివట్టి ♦ ౯౫ ॥ సాగరంబున నోడలు చనునపుడవి ♦ గాలిచేగొట్టుకొనుచుండు కరణిసలవి ♦ హీనసంసృతిదిరుగును హీనుడుభువి ♦ ౯౬ ॥ సర్పమదివిడచిన కుబుసంబుపైని ♦ ఆశనొందనిరీతి దేహంబుపైని ♦ భ్రమవిడచి తిరుగునుజ్ఞాని వసుధపైని ♦ ౯౭ ॥ ఒప్పుగనొరుని బంగారు కుప్పగాంచి ♦ కాంక్షజెందకయది మృత్తుగానునెంచి ♦ దనరు సుజనుడువిజ్ఞాన ధనముబెంచి ♦ ౯౮ ॥ జలనిధిని నీటిచినుకులు కలిగియణగు ♦ పోల్కెమనమున జింతలు బుట్టితొలగు ♦ స్వాంతమణచిన యోగికిజన్మముడుగు ♦ ౯౯ ॥ పులుగులకమరియుండు రంగులకువాటి ♦ గుల్లలో నీరుమూలమె కుదురుసాటి ♦ సృష్టికాధారమౌను నీశక్తియొనటి ♦ ౧౦౦ ॥ కుమ్మరివివిధఘటముల కొరకుసకల ♦ సాధనంబులవడసిక చందమకిల ♦ సాధులొందరె ముక్తికి సాధనముల ♦ ౧౦౧ ॥ అంధుడభ్యాసమున గృహమందుదిరుగు ♦ పగిదినిస్సారసంసృతి వనధిదిరుగు ♦ మానవుడు దుఃఖసాగరమందు మునుగు ♦ ౧౦౨ ॥ పరమభాగవతులదివ్య పదరజంబు ♦ శిరమునందునిడుకొను నరగణంబు ♦ గ్రక్కునజయించు కాలకింకరచయంబు ♦ ౧౦౩ । కంటిలోనిన్నుగానక యుంటనున్న ♦ బొక్కలోగొక్కువలె కొండబొక్కనున్న ♦ పరునికిక భుక్తిముక్తి సద్భక్తియున్న ♦ ౧౦౪ ॥ బాసిదుష్టాశ సంసృతిపైవిరాగి ♦ యగు

౯౮ శ్రీ స చ్చి దా నం ద రా మ శ త క ము.

చు ముక్తిని యొసగునీయడుగుసోగి ♦ బత్తిమొక్కెడియోగియె పర మభోగి ♦ ౧౦౪ ॥ గణయతిప్రాస విధులను గాంచి యెరుగ ♦ బంచకా వ్యంబులను బఠియించి యెరుగ ♦ ౧౦౫ ॥ శాస్త్రముం దర్కయుక్తులు ... బయెరుగ ♦ ౧౦౬ ॥ వసుధలో మంచ లేముల వంశమందు ♦ బరగజ న్మించి నీపాదపద్మమందు ♦ మదినినిలిపి వెంగయాఖ్యుండు మసలుచుం దు ♦ ౧౦౭ ॥ అతనిపుత్రుడు వెంకయ్యా హ్వయముజెందు ♦ వాడ నీపా దయుగము హృత్పద్మమందు ♦ బరమభక్తి నిదలచుచు బరగుచుండు ♦ ౧౦౮ ॥ పొందుగాగీతపద్యముల్ పుష్పమాల ♦ గానుగూర్చి ... కరమరి ♦ భక్తినొసగితిగొనుము సద్భక్తపాల ♦ ౧౦౯ ... దవేశ లోకేశ జయము జయము ♦ జయము పరమేశ ... ము జయము ♦ జయమునగధీర రఘువీర, జయము జయము ... మంగళము దానవఘన సమాజవాత, ♦ మంగళము ... పూసమేత ♦ మంగళము సుందరాకార మారతాత ♦ ... మ సచ్చిదానంద రామ ॥

శ్రీసచ్చిదానంద రామ శతకము,

సంపూర్ణము.

— (०) —

మంగు వెంకటరంగనాథరావు

బుక్ సెల్లరు

గోదావరిజిల్లా కాకినాడ.

ప్రకటన.

శ్రీ వేంకటేశ్వర విద్యాసాగర ముద్రాక్షరశాలలో అనేక రకముల తెనుగు గ్రంథములు విక్రయించబడును.

గోదావరిజిల్లా కాకినాడ మంగు వేంకటరంగనాధరావు బుక్ సెల్లర్.